ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.36
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
5
బుధవారం 10 ఏప్రిల్ 2024

**హెల్ప్‌లైన్ నంబర్లు**

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

| | |
|---|---|
| నల్లగొండ | 18004251442 |
| యాదాద్రి | 1800 425 7106 |
| సూర్యాపేట | 1800 425 1972 |

**చికెన్ ధరలు**

గుడ్డు డజన్ ధర : 65

| జిల్లా | లైవ్ | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| యాదాద్రి | రూ.178 | 258 | 294 |
| సూర్యాపేట | రూ.180 | 260 | 300 |
| నల్లగొండ | రూ.180 | 260 | 294 |

ఉష్ణోగ్రత గరిష్ఠం 39.5 కనిష్ఠం 24.0



మోత్కూరు ఉన్నత పాఠశాలలో ఎడ్లబండ్ల ప్రదర్శన




# నరసింహుడికి ఆదాయం 2 వ్యయం 8



పోచంపల్లిలో పంచాంగ పఠనం



గుట్టలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



వలిగొండలో..

కోకిల రాగం.. పచ్చని చిగుళ్లు తొడిగిన చెట్ల కొమ్మలు.. కొత్త ఆశలతో రైతుల ఏరువాక.. మంచి, చెడులను తెలిపే పంచాంగ శ్రవణం.. షడ్రుచుల సమ్మేళనం ఉగాది పర్వదినాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు సంవత్సరం శోభకృత్ ముగిసి క్రోధి నామ సంవత్సరం ఆరంభమైంది. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఉదయం నుంచే ఆలయాల్లో బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని సేవించారు. సాయంత్రం ఆలయాల్లో ఆచార్యులు పంచాంగ పఠనం చేశారు. ఈ ఏడాది యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆదాయం 2, వ్యయం 8 కాగా, అమ్మవారి ఆదాయం 14, వ్యయం 2గా పండితులు పేర్కొన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వసంత నవరాత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈనెల 16న రాత్రి 8గంటలకు సీతారామచంద్రస్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 17న మధ్యాహ్నం 12గంటలకు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. •7లో



గుట్టలో యువతుల సాంస్కృతిక ప్రదర్శనలు

## ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలు

- చెల్లించాల్సిన ధర రూ.151
- భద్రాచలం వెళ్లలేని భక్తులకు ఆర్టీసీ ఏర్పాట్లు
- గతం కంటే ఎక్కువ మందికి పంపిణీకి నిర్ణయం



**నల్లగొండ, ఏప్రిల్ 9:** భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలంబ్రాలను భక్తులకు చేరవేసేందుకు ఆర్టీసీ నిర్ణయించింది. రాములోరి తలంబ్రాలను భక్తులు పవిత్రంగా భావిస్తారు. సీతారాముడి కల్యాణానికి భద్రాచలం వెళ్లలేని భక్తుల కోసం తలంబ్రాలను వారి ఇంటికే చేరవేసేందుకు టీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. గత రెండేళ్లుగా ఆర్టీసీ ఈ సౌకర్యాన్ని కల్పించగా, ఈసారి అధిక సంఖ్యలో భక్తులకు తలంబ్రాలు పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించింది.

ఆర్టీసీ లాజిస్టిక్ సేవల ద్వారా 2022 నుంచి ఇంటి వద్దకే రాముడి కల్యాణ తలంబ్రాలను భక్తులకు చేరవేస్తోంది. ఈసారి కూడా అదే మాదిరిగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాములోరి తలంబ్రాలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ తలంబ్రాలను శుభకార్యాలకు అంక్షితలుగా ఉపయోగిస్తే రాముల వారి అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వా సం. అదేవిధంగా రైతులు ఈ తలంబ్రాలను పొలాల్లో చల్లి వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు.దీంతో పంటలు సమృద్ధిగా పండుతాయని, దిగుబడులు అధికంగా వస్తాయని రైతుల నమ్మకం. అంతేగాక ఈ తలంబ్రాలతో చిన్న పిల్లలను ఆశీర్వదిస్తుంటారు. ఉమ్మ డి నల్లగొండజిల్లా వ్యాప్తంగా భక్తులు ఈతలంబ్రాల కొనుగోలుకు ఆసక్తి చూపుతుంటారు.



**తలంబ్రాల కోసం డిపోల వారీగా సంప్రదించాల్సిన నంబర్లు**

| డిపో | సెల్ నంబర్ |
|---|---|
| నల్లగొండ | 9154298691 |
| నార్కట్‌పల్లి | 9154298692 |
| మిర్యాలగూడ | 9154298693 |
| దేవరకొండ | 9154298694 |
| సూర్యాపేట | 9154298695 |
| కోదాడ | 9154298696 |
| యాదగిరిగుట్ట | 9154298697 |

### ప్యాకెట్ రూ.151

సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలకు గత ఏడాది ప్యాకెట్ ధర రూ.116 ఉండగా, ప్రస్తుతం రూ.151కు పెంచారు. గతంలో మాదిరిగానే భక్తులు కొరుకున్న చోటికి ప్యాకెట్లను చేర్చేలా ఆర్టీసీ చర్యలు తీసుకుంది. కల్యాణానికి హాజరుకాలేని రామ భక్తులు ఆర్టీసీ కార్గో సేవలు వినియోగించుకోవడంతోపాటు సంస్థకు ఆదాయాన్ని సమకూర్చేందుకు ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. ఈనెల 17న భద్రాచలంలో సీతారాముల కల్యాణ మహోత్సవం జరగనుంది. తలంబ్రాలు కావాల్సిన వారు రూ.151 చెల్లించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని లాజిస్టిక్ కేంద్రాలతో పాటు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్‌ల వద్ద ముందస్తు బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈనెల 18వ తేదీ వరకు బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. కొద్ది రోజుల క్రితం సమక్క-సారక్క జాతరకు వెళ్లలేని భక్తులకు సైతం ఆర్టీసీ ప్రసాదం, పసుపు, కుంకుమ సరఫరా చేసింది.

### భక్తులు సద్వినియోగం చేసుకోవాలి



ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలి. విశిష్టమైన సీతారాముల కల్యాణ తలంబ్రాల పంపిణీని ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా చేస్తున్నాం. ఎంతో నియయ, నిష్ఠలతో చేతితోనే ఒలిచిన తలంబ్రాలను ఇంటి వద్దకే అందించేందుకు నిర్ణయించాం. భక్తులు బుకింగ్ సమయంలో తమ పూర్తి చిరునామాతో పాటు ఫోన్ నెంబర్‌ను కూడా నమోదు చేయాలి. రాములోరి కల్యాణం అనంతరం ఇంటి వద్దకే తలంబ్రాలను పంపిణీ చేస్తాం.

- శ్రీదేవి, నల్లగొండ ఆర్‌ఎం

## హమ్మయ్య.. ఎండ తగ్గింది

- ఉమ్మడి జిల్లాలో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు
- ఊరట చెందిన ప్రజలు



నల్లగొండ జిల్లా కేంద్రంలో కూలర్లు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

**నల్లగొండ, ఏప్రిల్ 9:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంగళవారం సూర్యుడి ప్రతాపం తగ్గడంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. నల్లగొండ జిల్లాలో మాడ్గులపల్లిలో 40.1డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగా, మూడు జిల్లాలోని అన్ని మండలాల్లో 40 డిగ్రీల లోపు పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో వడగాడ్పులు తగ్గాయి. నిన్న, మొన్నటి వరకు 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజలకు మంగళవారం ఎండలు తగ్గుముఖం పట్టడంతో కొంత సేద తీరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారంలో 38.7డిగ్రీలు, పోచంపల్లిలో 38.4, మోత్కూర్‌లో 37.8, నారాయణపురంలో 37.8, చౌటుప్పల్‌లో 37.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నల్లగొండ జిల్లా వేములపల్లి, తిరుమలగిరిసాగర్‌లో 39.9డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, దామరచర్ల, నాంపల్లి, నల్లగొండలో 39.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిడమనూర్‌లో 39.6డిగ్రీలు, మిర్యాలగూడ, త్రిపురారంలో 39.5డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సూర్యాపేట జిల్లాలో మఠంపల్లిలో 39.9డిగ్రీలు, కోదాడలో 39.7, మునగాలలో 39.6, మేళ్లచెర్వులో 39.5, అనంతగిరి, హుజూర్‌నగర్ 39.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది.

## కమలం కన్ను



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలపై కన్నేసిన కమలదళం వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. నల్లగొండ, భువనగిరి రెండుచోట్లా కమలం జెండా ఎగరేయాలని ప్రణాళికలు రూపొందించింది. అభ్యర్థుల ఎంపికలో పార్టీ సంప్రదాయానికి భిన్నంగా వలసనేతలకు టికెట్లు కేటాయించింది. భువనగిరినుంచి మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్,నల్లగొండ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బరిలో నిలిపింది. ఈ ఇద్దరూ బీఆర్ఎస్ నుంచే వచ్చినవారే.అసెంబ్లీ ఎన్నికల తరువాత రాష్ట్రంలో బలహీనపడ్డ బీఆర్ఎస్‌లో జనాదరణ ఉన్న వారిని చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని నాయకులు యత్నిస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

- ఉమ్మడి జిల్లాలో గెలుపే లక్ష్యంగా పావులు
- రెండు ఎంపీ సీట్లలో పాగా వేసేందుకు ప్లాన్
- బీఆర్ఎస్ వలస నేతలకే టికెట్లు
- బీఆర్ఎస్, బీజేపీ ఓటు బ్యాంకు కలిసొస్తుందనే ఆశ
- నల్లగొండ ఓసీకి, భువనగిరి బీసీకి
- బీసీల ఓటింగ్‌ను కొల్లగొట్టాలనే వ్యూహం
- పారాచూట్లకు టికెట్లివ్వడంపై పార్టీ నేతల నారాజ్

ప్రధాని నరేంద్రమోదీ మేనియాతో కేంద్రంలో మూడోసారి అధికారం తమదేనన్న ధీమాతో కమలదళం నల్లగొండ స్థానం విషయంలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. గులాబీ పార్టీకి ఇటీవల రాజీనామా చేసి బీజేపీలో చేరిన హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టికెట్ కేటాయించింది. దీంతో బీఆర్ఎస్ క్యాడర్‌ను ఆకర్షించడంతో పాటు, కాంగ్రెస్ వ్యతిరేక, బీఆర్ఎస్ ఓటర్లను తమవైపు తిప్పుకోవడమే బీజేపీ లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ నియోజకవర్గ పరిధిలోని మాజీ ఎమ్మెల్సీ, ఇటీవలే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన మరో జనాదరణ నేత డాక్టర్ తేరా చిన్నపరెడ్డిని సైతం బీజేపీలో చేర్చుకోవాలని ఆ పార్టీ ముఖ్యనేతలు పావులు కదుపుతున్నారు. తాజాగా, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీసీ నేత పిల్లి రామరాజుయాదవ్ తన వర్గంతో మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈయన గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎఫ్‌బీ అభ్యర్థిగా పోటీచేసి 27వేల ఓట్లు సాధించారు. ఆయన్ను చేర్చుకోవడం ద్వారా పార్లమెంట్ వ్యాప్తంగా ఉన్న బలమైన బీసీ సామాజిక వర్గ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం కమల దళంలో కనిపిస్తోంది. ఈ కార్యాచరణలతో బలమైన ఓటు బ్యాంకు తమవైపు మళ్లుతుందనే అభిప్రాయం ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

దీనికి తోడు బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నేతలను చేర్చుకుంటూ పార్టీ క్యాడర్‌ను పెంచుకుంటోంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా దిగ్గజనేత మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ పోటీ చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో కీలక మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గంలో చరిత్రను తిరగరాసి దేశంలోనే అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ నేతలు ప్రతినబూనగా, బీఆర్ఎస్ సైతం పోయిన చోటే వెతుక్కోవాలనే సంకల్పంతో దృష్టి సారించింది. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డికి టికెట్ కేటాయించడంతో పాటు, ఇప్పటికే కీలకమైన కృష్ణాజలాలు, కరువు అంశంపై నియోజకవర్గంలో ఇప్పటికే రెండు పర్యాయాలు మాజీ సీఎం కేసీఆర్ పర్యటించి వెళ్లడం ఆ పార్టీ ప్రత్యేక దృష్టిని తెలుపుతోంది.

### బూర అభ్యర్థిత్వంతో భువనగిరిలో బలమైన పోటీ

భువనగిరి లోక్‌సభ స్థానంపై ఆశలు పెంచుకున్న బీజేపీ ఇక్కడ తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో పాటు, బీసీ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్‌కు టికెట్ కేటాయించింది. దీంతో ఈ స్థానంలో బలమైన పోటీకి తెరలేపినట్టయింది. అయితే ఈ స్థానంలో బీఆర్ఎస్ సైతం బీసీ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌కు టికెట్ కేటాయించింది. ఈ నేపథ్యంలో బీసీ ఓటర్లను గంపగుత్తగా తమవైపు తిప్పుకోవాలనే బీజేపీ వ్యూహం ఏమేరకు ఫలిస్తుందో చూడాలి. అలాగే అధికార కాంగ్రెస్ కూడా విస్తృత ప్రజాసంబంధాలున్న పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ స్థానం పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం కలిసొచ్చే అంశం. అలాగే ఈ ఎమ్మెల్యేలంతా గత ఎన్నికల్లో అత్యధిక మెజార్టీలతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో గెలుపునకు అవసరమైన ఓట్లను సాధించే వ్యూహంలో బీజేపీ ఏమేరకు సక్సెస్ అవుతుందో వేచి చూడాల్సిందే.

## మోత్కూరులో ముత్యాలమ్మకు బోనాలు

- ఎడ్ల బండ్లు, వాహనాల ప్రదర్శన
- విభిన్నంగా ఉగాది వేడుకలు



మోత్కూరులో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

**మోత్కూరు, ఏప్రిల్ 9:** మోత్కూరు మునిసిపల్ కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా వినూత్న రీతిలో మంగళవారం ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. దసరా, సంక్రాంతి పండుగలకు వచ్చినట్టుగానే ఇతర ప్రాంతాల్లో చదువుతున్న, ఉద్యోగాలు చేస్తున్న పట్టణ వాసులు పిల్లలు, బంధుమిత్రులతో ఉగాది పండుగకు స్వగ్రామానికి వచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో సోమవారం సాయంత్రం బోనం వండారు. మంగళవారం బోనం కుండలను అలంకరించుకుని, బోనాలపైన జ్యోతులు వెలిగించి డప్పువాయిద్యాలతో గుంపులు, గుంపులుగా వెళ్లి పట్టణానికి తూర్పు, పడమర దిక్కున ఉన్న ముత్యాలమ్మ గ్రామదేవతలకు చలిబోనం నైవేద్యంగా సమర్పించారు. అమ్మవార్లకు నూతన వస్త్రాలు పెట్టి, టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. రైతులు ఎడ్లబండ్లను, వాహనాదారులు ట్రాక్టర్, డీసీఎం, లారీ, ఆటో, బైక్ తదితర వాహనాలను అలకరించారు. ఎడ్లపై రంగులు చల్లారు. బండ్లను, వాహనాలను జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణకు తీసుకెళ్లి ప్రదక్షిణ చేశారు. మంగళవారం ఉదయం భక్తులు ముత్యాలమ్మ గ్రామదేవతలకు కోళ్ల, గొర్రెలు, మేకలు బలి ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఉగాది వేడుకల సందర్భంగా కుర్రకారు ప్రదర్శించిన అత్యుత్సాహం ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయానికి గండికొట్టింది. యువకులు బైక్‌లతో ఉన్నత పాఠశాల ఆవరణకు చేరుకుని బైక్‌లను నేలపై ఏటవాలుగా పట్టుకుని గుండ్రంగా తిప్పుతూ దుమ్ము లేపడం, అతి వేగంగా, అజాగ్రత్తగా బైక్ రైడింగ్ చేయడంతో బోనాలతో వచ్చే మహిళలు భయంతో పాఠశాల గేటు దగ్గర నుంచే వెనుదిరిగి ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లారు. బోనాల చుట్టూ తిప్పాల్సిన ఎడ్లబండ్లు, వాహనాలను బోనాలు లేకుండానే తిరిగాయి. పాఠశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.



మోత్కూరు ఉన్నత పాఠశాలలో బైక్‌లతో యువకుల సందడి

## కాయ్‌రాజా కాయ్

- ఐపీఎల్ మ్యాచ్‌లపై జోరుగా బెట్టింగ్‌లు
- యువతే లక్ష్యంగా ముఠాల కార్యకలాపాలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జోరుగా క్రికెట్ బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఐపీఎల్‌కు యువతలో ఉన్న క్రేజ్‌ను కొందరు క్యాష్ చేసుకునేందుకు ఈ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. రూ.100 నుంచి రూ.లక్షల వరకు బెట్టింగ్‌ల్లో పెట్టి యువత ఆర్థికంగా చితికిపోతున్నారు. సుమారు రెండు నెలల పాటు కొనసాగే ఈ పోటీలపై అన్ని వయసుల వారిలోనూ ఆసక్తి ఉంది. దీంతో బెట్టింగ్ జోరందుకుంది. •7లో



## పంచాంగంతో తిథులు, నక్షత్రాలు తెలుసుకునే అవకాశం

కలెక్టర్ హనుమంతు కే.జెండగే



కలెక్టరేట్‌లో క్యాలెండర్, పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హనుమంతు కే. జెండగే

**భువనగిరి అర్బన్, ఏప్రిల్ 9:** తిథులు, నక్షత్రాలు, పండగ దినాలు తెలుసుకునేందుకు పంచాంగం ఎంతో ఉపయోగపడుతోందని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం క్యాలెండర్, పంచాంగాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరులు స్థాపించిన త్రైత సిద్ధాంతం మానవాళికి స్ఫూర్తిదాయకమైన ఆధ్యాత్మికతను బోధిస్తోందన్నారు. కార్యక్రమంలో హిందూ జ్ఞాన వేదిక సంఘం ప్రతినిధులు దేవేంద్ర, లత, ధనలక్ష్మి, రేఖ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాల్లో రంజాన్ ఏర్పాట్లు




భువనగిరి ఈద్గాలో సిద్ధమవుతున్న షామియానాలు

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 9:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరిలోని ఈద్గాల్లో ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ప్రధాన ఈద్గాలో ఏర్పాట్లను మునిసిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు.

పండుగ రోజున ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇతర ఈద్గాల్లో కూడా ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. కార్యక్రమంలో అంజుమాన్, ఇస్లాహుల్ ముస్లిమీన్ నాయకులు ఎంఏ.రహీం, ఎండీ.నయీం, ఎండీ.ఇక్బాల్ చౌదరి, ఎండీ.అబేద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

SUMMER FAMILY ENTERTAINER **నేడే** చూడండి




## సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
**11.00,2.30,6.00,9.30**

| | |
|---|---|
| SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 |
| SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30 |
| రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00 | జిఎస్‌ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00 | సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00 |
| | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00 |
| | | సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00 |

# రేపే బ్రహ్మాండమైన విడుదల





## సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

| | |
|---|---|
| SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30 |
| అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.50,8.35 | జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.10,1.15,7.45,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.50 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.20,7.20,10.25 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,4.30,7.40 | సినిమాస్ - బాలానగర్ 1.30,7.50 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.05,10.35 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.45,10.40 | సినిమాస్ - చందానగర్ 1.30,7.50 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.20,7.55,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55,7.55 | సినీటౌన్ - మియాపూర్ 10.10,7.50 |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,7.45 | సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.55,7.55 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.50 |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50,7.35,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,1.40,7.50 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45 |
| గలేరియా - పంజాగుట్ట 10.20,7.45,10.50 | సుధా - శాలిబండ 2.10,11.05 | మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.00 |
| ఐకాన్ - హైటెక్‌సిటీ 10.25,4.05,10.35 | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,1.40,7.50 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 2.30,10.55 |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.15,5.10,11.00 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40,1.15,10.25 | |

ఆదరణ 70ఎంఎం - ఆత్మకూర్ 11.00,2.00,6.00,9.00

# ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




## శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

| | |
|---|---|
| ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ |

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా |
| గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - బాలానగర్ |
| ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | సినిమాస్ - చందానగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | సినీటౌన్ - మియాపూర్ |
| ఎస్‌2 సోము - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్ |
| జిఎస్‌ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | స్కై మాల్ - సనత్‌నగర్ |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | టివోలి - సికింద్రాబాద్ |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ | షా షహెూన్‌షా - చింతల్ |
| సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ |

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER **నేడే** చూడండి




## సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

| | |
|---|---|
| రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm |
| సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15 | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ |
| | కుమార్ 70 ఎ/సి - కాచిగూడ |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40 | ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20 | జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40 | సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40 |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20 | సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40 |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00 | సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10 | సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00 |
| గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00 | మంత్రామాల్ - అత్తాపూర్ 11.20,8.20,11.10 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00 |
| ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50 | సుధా - శాలిబండ 2.10,8.20,11.10 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45 |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50 | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35 | మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,4.25,7.30,10.20 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45,7.45 |
| ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40 | స్కైమాల్ - సనత్‌నగర్ 7.45 pm |
| అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50 | సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30 | టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00 |
| ఎస్‌2 సోము - మల్లాపూర్ 10.50,4.40,10.30 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30 |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30 | ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30 |
| | | మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45 |
| | | జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35 |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

# ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల





## ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
## లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
## SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

| | | |
|---|---|---|
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | జిఎస్‌ఎమ్ - మదీనగూడ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి |
| గలేరియా - పంజాగుట్ట | ఎస్‌2 సోము - మల్లాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | |

| | | | | |
|---|---|---|---|---|
| ఎస్‌2 - వరంగల్ | సినిమాస్ - ఆర్మూర్ | శ్రీనివాస 70 - కోదాడ | శివం 70 - సారపాక | తిరుమల 70 - గజ్వేల్ |
| శ్రీదేవి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర 70 - తూప్రాన్ | లక్ష్మి - మహబూబాబాద్ | హరిహర 70 - జమ్మికుంట |
| శ్రీనివాస - కరీంనగర్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | రమేష్ 70 - కాకపల్లి | శ్రీనివాస 70 - ఆమంగల్ | కృష్ణ టాకీస్ - నందిపేట |
| గీతా - నిజామాబాద్ | రంగ 70 ఎ/సి - వనపర్తి | వెంకటరమణ 70 - తల్లాడ | శ్రీదేవి 70 - కొత్తకోట | వెంకటేశ్వర 70 - కోదాడ |
| వేణుమాల్ - నిజామాబాద్ | భువనేశ్వరి 70 - బిజా | లక్ష్మి 70 - దోర్నకల్ | రామకృష్ణ - నాగర్‌కర్నూల్ | శ్రీనివాస్ - చొప్పదండి |
| | | | | చంద్ర టాకీస్ - ధర్మపురి |

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

# విజయవంతమైన 2వ వారం




## దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
**11.15,2.30,6.00,9.15**

| | |
|---|---|
| SVC శ్రీలక్ష్మీఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 |
| మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30 | జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00 | సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50 | సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30 |

# ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట |

| | | |
|---|---|---|
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినిమాస్ - బాలానగర్ |
| జిఎస్‌ఎమ్ - మదీనగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |

| | | | |
|---|---|---|---|
| ఎస్‌2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | భవాని 70 - కొత్తకోట |
| శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భువనేశ్వరి 70 - బిజా |
| శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | నేషనల్ 70 - కల్వకుర్తి | మరియు మీ అభిమాన థియేటర్లలో |

SHIVA SAI FILMS 9030161717

A NEW AGE CRIME COMEDY **నేడే** చూడండి




## సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
**11.00,2.00,6.00,9.00**

| | |
|---|---|
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తారకరామ - ఐసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.40pm |
| సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm |
| గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am |
| ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm |
| పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00 |
| పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00 |
| ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00 |
| అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm |
| ఎస్‌2 సోము - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am |
| ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm |
| జిఎస్‌ఎమ్ - మదీనగూడ | ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్ 4.30pm |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | టివోలి - సికింద్రాబాద్ |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm | షా షహెూన్‌షా - చింతల్ |
| సుధా - శాలిబండ 8.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm |

| | | | |
|---|---|---|---|
| ఎస్‌2 - వరంగల్ | SVC గోల్డ్ - మంచిర్యాల | నటరాజ్ - నిజామాబాద్ | శ్రీరామ ఎ/సి - జగిత్యాల |
| శ్రీదేవి - హన్మకొండ | SVC మల్టీప్లెక్స్ - గద్వాల్ | జెఆర్‌మాల్ - ఆర్మూర్ | శాంతమహల్ - తాండూర్ |
| శ్రీనివాస 70 - ఖమ్మం | శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ | తిరుమల - మహబూబ్‌నగర్ | శ్రీనివాస 70 - సిద్దిపేట |
| శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | GHR సినిమా - కోదాడ | ఊర్వశి - గోదావరిఖని |
| శివ 70 - కరీంనగర్ | వేణు - నిజామాబాద్ | తిరుమల - సూర్యాపేట | విష్ణురూప - కొత్తగూడెం |
| | | | మరాఠీ సినిమాస్ - రాయచూర్ |

GLOBAL CINEMAS RELEASE

# ఆరేళ్ల కిందట తల్లి, నేడు తండ్రి మృతి

- అనాథలైన ఇద్దరు చిన్నారులు ● పండుగ పూట విషాదం
- మామిడి ఆకుల కోసం వెళ్లి తండ్రి మృతి


కుమార్తెలతో పాండు(ఫైల్)

**యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 9:** కొన్నేళ్ల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయి చిన్నారులు అనాథలయ్యారు. హృదయవిదారకర సంఘటన ఉగాది రోజున మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన యాట పాండు(38) భార్య ఆరేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. పాండు చెల్లెలు యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి ఉంటుంది. దీంతో గతేడాది కిందట పాండు తన కుమార్తెలు యాట ప్రసన్న, యాట అక్షరలను తీసుకొని బతుకుదెరువు కోసం ఇక్కడికి ఉంటున్నాడు. ప్రతి రోజూ ఓ దినపత్రికను ఇంటింటికీ సరఫరా చేసి తిరిగి కూలీపనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నాడు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఉదయం గ్రామ సమీపంలోని మామిడి ఆకులు తీసుకురావడానికి వెళ్లాడు. చెట్టుఎక్కి ఆకులు కోస్తుండగా ప్రమాదవశాత్తున చెట్టుకొమ్మ విరిగి కిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గంట వరకూ ఎవరూ చూడకపోవడంతో పాండు అక్కడికక్కడే మృతి చెం దాడు. సమీప దూరంలోని వ్యవసాయ బావి వద్ద ఉన్న రైతు పాండును చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కుటుంబ్యులు వచ్చేసరికి మృతి చెంది ఉన్నాడు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన వద్దకు చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం పాండు స్వగ్రామం తుక్కాపురంలో దహన సంస్కారాలు పూర్తిచేశారు. ఇద్దరు చిన్నారుల్లో మొదటి కుమార్తె ఆరో తరగతి చదువుతుండగా, రెండో కుమార్తె నాలుగో తరగతి చదువుతోంది. ఇదిలా ఉండగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల రోదనలు చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. నాన్న నాన్న అంటూ వెక్కి వెక్కి ఏడవటంతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది.

## గుండె పోటుతో ఉపాధ్యాయుడు మృతి


సైదులు(ఫైల్‌ఫొటో)

**త్రిపురారం, ఏప్రిల్ 9 :** నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలోని చెన్నాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సామ సైదులు(49) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. పాఠశాల విధులను ముగించుకొని మిర్యాలగూడ నుంచి ఇంటికి వెళ్లాడు. ఇంట్లో మధ్యాహ్నం భోజన అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటుండగా గుండెపోటుతో కుప్పకూలడంతో గమనించిన కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సైదులకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సైదులు మృతదేహాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జంగయ్య, చావ రవి, ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి, ఉపాధ్యాయుడు మాలోత్ దశరథ్‌నాయక్ సందర్శించి నివాళులర్పించారు.

### మిర్యాలగూడలో రైస్‌మిల్లు సూపర్‌వైజర్..

**మిర్యాలగూడ అర్బన్. ఏప్రిల్ 9 :** గుండెపోటుతో రైస్‌మిల్ సూపర్‌వైజర్ మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డలో నివాసముంటున్న మహ్మద్ జమిరొద్దీన్(55) కొంతకాలంగా మిర్యాలగూడ మండలంలోని సాయితేజ సాల్వెంట్ మిల్లులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం విధులు నిర్వహిస్తుండగా ఆకస్మాత్తుగా ఛాతినొప్పితో కుప్పకూలిపోయాడు. గమనించిన సహచరులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు మంగళవారం తెలిపారు. కాగా ఈ విషయమై జమిరొద్దీన్ భార్య నసీమా ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు ..

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 9 :** గుర్తుతెలియని వృద్ధుడు చికిత్సపొందుతూ భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మంగళవారం మృతి చెందినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ కే సురేష్‌కుమార్ తెలిపారు. సుమారు 60 ఏళ్ల వయస్సు గల మృతుడు పసుపు కలర్ పాయింట్, యాష్‌కలర్‌పై పూల డిజైన్ ఉన్న షర్ట్‌ను ధరించి ఉన్నాడన్నారు. ఈ నెల 9న స్థానికుల సమాచారం మేరకు పోలీసులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు లేదా సమాచారం కోసం ఎస్ఐ అరుణ్‌కుమార్ సెల్ నెంబర్ 8712579973కి, టౌన్ పోలీస్ స్టేషన్ 8712662803కి ఫోన్ చేయాలని సూచించారు.






ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. రెండు నెలల పాటు క్రికెట్ అభిమానులకు మంచి కాలక్షేపం కానుంది. గతంలో క్రికెట్ పట్టణాలకే పరిమితం కాగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆసక్తి చూపిస్తున్నారు. ఒకప్పుడు వన్డే మ్యాచ్‌లకు క్రేజ్ ఉండేది ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) హవా నడుస్తోంది. 17 ఏళ్లుగా బీసీసీఐ ఆధ్వర్యంలో ఐపీఎల్ నిర్వహిస్తున్నారు. తక్కువ ఓవర్లు ఉండటంతో ప్రతి రోజూ మ్యాచ్‌లు ప్రారంభమయ్యే సమయానికి టీవీల ముందు అతుక్కుపోతున్నారు. టాస్ ప్రారంభం నుంచి ప్రతీ బాల్‌ను ఆసక్తిగా వీక్షిస్తున్నారు. ఈ అభిమానాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బెట్టింగ్ ముఠాలు పనిచేస్తున్నాయి. బాల్‌టు బాల్, పరుగులు, వికెట్లు, ఎన్ని పరుగులు చేస్తారని కూడా బ్యాట్స్‌మెన్లపై బెట్టింగ్‌లు కడుతున్నారు.

- సూర్యాపేట క్రైం

### జోరుగా ఐపీఎల్ బెట్టింగ్‌లు
### ఉమ్మడి జిల్లాలో రోజూ సాగుతున్న వైనం
### ఆన్‌లైన్, సెల్‌ఫోన్లలో
### రూ.100 నుంచి రూ.లక్షల వరకు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐపీఎల్ బెట్టింగ్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. కొంతమంది వారికి అనువైన రీతిలో బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. స్నేహితులు సమూహంగా ఏర్పడి బెట్టింగ్‌లు చేస్తున్నారు. మరి కొంత మంది బుకీల సాయంతో బెట్టింగ్‌ల్లో పాల్గొంటున్నారు. ఈ బెట్టింగ్‌ల వ్యవహారం ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, హాలియా, దేవరకొండ, నకిరేకల్, హాలియా పట్టణాలతో పాటు తిరుమలగిరి, చింతలపాలెం, మఠంపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెర్వు ప్రాంతాల్లో కూడా సాగుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని కొంతమంది యువత కూడా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

#### బెట్టింగ్ జరుగుతోంది ఇలా

జిల్లాలో బెట్టింగ్ పలురకాలుగా జరుగుతోంది. కొంతమంది గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. మరికొంత మంది బుకీల సాయంతో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. ముందుగా డబ్బులు పెట్టకుండా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. మ్యాచ్ అయిపోగానే వారి వారి బెట్టింగ్‌లలో ఎవరికి ఎవరు ఎంత ఇవ్వాలో చివరికి లెక్క చూసుకుంటున్నారు. ఒకటికి రెండు, మూడు రెట్లు ఈ విధంగా బెట్టింగ్‌లు పెడుతున్నారు. తక్కువగా రూ.100 నుంచి రూ.లక్షల వరకు బెట్టింగ్‌లు కాస్తున్నారు.




#### సాంకేతిక పరికరాలతో ...

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారు ఎక్కువగా ఆన్‌లైన్, సెల్‌ఫోన్ ద్వారా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఎవరితో బెట్టింగ్ చేయదల్చుకున్నారో వారితో ఆన్‌లైన్, సెల్‌ఫోన్ ద్వారా సంప్రదింపులు చేస్తున్నారు. బెట్టింగ్‌కు పాల్పడే వారు ఇతరులకు అర్థంకాని కోడ్ భాషలు ఉపయోగిస్తున్నారు. కోడ్‌ల ప్రకారం బెట్టింగ్‌లు పెట్టి వారు గెలిస్తే దానికి సంబంధించిన డబ్బును ఇస్తున్నారు.

#### బెట్టింగ్ చేసే పద్ధతి

క్రికెట్‌లో బెట్టింగ్‌లు వివిధ రకాలుగా ఉన్నాయి. ముఖ్యంగా ఒక టీం టాస్ గెలిచే విషయంలో బెట్టింగ్ ఉంటుంది. అదేవిధంగా ఏయే టీంలు ఎన్ని పరుగులు చేస్తాయి, ఏ టీం గెలుస్తుంది, ఏ బ్యాట్స్‌మెన్ ఎన్ని పరుగులు చేస్తాడు అనే విషయాలపై బెట్టింగ్‌లు చేస్తున్నారు. ఇవే కాక ఏ బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు, బౌలర్ బాల్ వేసే ముందు ఆ బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయి ఈవిధంగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయి.

#### బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవు



జిల్లాలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు. యువత తప్పుడు మార్గాల్లో పయనించొద్దు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు. బెట్టింగ్‌లకు పాల్పడే వారి పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. బెట్టింగ్‌తో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతారు. ఎవరైనా ఎక్కడైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే స్థానిక పోలీసులకు, డయల్-100, పోలీస్ కంట్రోల్ రూం నెంబరు 8712686026కు సమాచారం ఇవ్వాలి.

- రాహుల్‌హెగ్డే బీకే, సూర్యాపేట జిల్లా ఎస్పీ.

#### ముంబై, హైదరాబాద్ నుంచి లింకులు

క్రికెట్‌లో బెట్టింగ్‌లకు పాల్పడే వారు స్థానికంగా కాకుండా ముంబై, హైదరాబాద్‌లకు చెందిన బుకీలతో లింక్ పెట్టుకుంటున్నట్లు సమాచారం. బెట్టింగ్‌లలో బుకీల ప్రవేశం జరగడంతో జిల్లాలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారి సెల్‌ఫోన్లకు కోడ్ భాషల్లో సంకేతాలు వస్తున్నాయి. బెట్టింగ్‌లకు పాల్పడే వారి బ్యాంక్ అకౌంట్లలో నగదు నిల్వలు ముందుగా చూపించాల్సి ఉంది. దీంతో ఆన్‌లైన్, సెల్‌ఫోన్‌లలో బెట్టింగ్‌లకు బుకీలు అనుమతి ఇస్తున్నారు.

#### ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న యువత



క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో ఎక్కువగా యువత ఉన్నట్లు సమాచారం. ఎక్కువగా బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలుస్తుంది. కొంతమంది బెట్టింగ్‌లకు పాల్పడే వారు వారి బంగారు ఆభరణాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు సమాచారం. దీంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. అంతేకాక మ్యాచ్‌ల సమయంలో వారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. రోజువారీగా పని చేసుకునే వారి నుంచి బడా వ్యాపారుల వరకు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి నల్లగొండ జిల్లాలోని మాడ్గులపల్లి మండలంలో గతేడాది ఓ యువకుడు అప్పులబాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ యువకుడు బెట్టింగ్‌ల కోసం తన తండ్రి ఫోన్ పిన్ నెంబరుతో పాటు ఫోన్‌పే పిన్ నెంబరు తెలుసుకుని దాదాపు రూ.3లక్షల వరకు బెట్టింగ్‌లకు పెట్టినట్లు సమాచారం. వీరే కాకుండా చాలా మంది బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగుతున్న క్రికెట్ బెట్టింగ్‌లపై జిల్లా పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గుట్టలో శ్రీరామ వసంత నవరాత్రోత్సవాలు ప్రారంభం


వసంత నవరాత్రోత్సవాలకు ముస్తాబైన ఉత్సవమూర్తులు

**యాదాద్రి, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి):** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వసంత నవరాత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 9వ తేదీ నుంచి 20 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. దేవస్థాన అనుబంధ ఆలయం శివాలయంలో నవరాత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు విష్వక్సేన పూజ, స్వస్తివాచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, నిత్య పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ఈ నెల 16న రాత్రి 8 గంటలకు సీతారామచంద్రస్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 17న మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణోత్సవం, 18న మధ్యాహ్నం 12.30గంటలకు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం, డోలోత్సవం, 19న మధ్యాహ్నం 12గంటలకు సత్యనారాయణస్వామి వ్రతం, 20న నిత్యపూజాదులు, కంకణ విమోచనాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

#### క్షేత్రపాలకుడికి నాగవల్లి దళార్చనలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లి దళార్చనలు, స్వామికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి చెంత ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లి దళార్చనలు నిర్వహించారు. ప్రధానాలయంలోని స్వయంభూలను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచరాత్రాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేతరామలింగేశ్వరస్వామికి, ముఖమండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం, సీతారామచంద్ర స్వామి వసంతోత్సవాలను శైవగామ పద్ధతిలో నిర్వహించారు. అనుబంధ పాతగుట్ట ఆలయం, విష్ణుపుష్కరిణి, కొండపైన శివాలయంలోని ఆంజనేయస్వామిని ఆరాధిస్తూ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యకల్యాణోత్సవంలో పాల్గొనే భక్తుల కోసం మంగళవారం కూలర్లు అందుబాటులోకి వచ్చాయి. వేసవి ఉక్కపోత నుంచి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు వీటిని ఏర్పాటు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు.ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.16,33,735 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

#### అమలు కాని నిబంధన

ఆంక్షలు అమల్లోకి వచ్చిన తొలిరోజే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది యధావిధిగా సెల్‌ఫోన్లు తమ వెంట తీసుకెళ్లారు. ఆలయంలోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లొద్దని ఈవో ఆంక్షలు విధించినా అధికారులు, ఉద్యోగ, సిబ్బంది పెద్దగా పట్టించుకోలేదు. వాకీటాకీలు కూడా అందుబాటులో ఉన్నాయని, మరిన్ని తెప్పించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

### యాదగిరిగుట్టలో ఉగాది పంచాంగ శ్రవణం

**భువనగిరి అర్బన్ :** శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్ధాంతి సంపత్‌కుమార కృష్ణమాచార్య పంచాంగ శ్రవణం చేశారు. విశ్వమంతటికి రాజైన స్వామివారి ఆధీనంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పంటలు వృద్ధి చెందుతాయని శ్రీ క్రోధి నామ సంవత్సరంలో స్వామి వారి కృపాకటాక్షంతో అన్నివర్గాల ప్రజలు శుభ ఫలితాలు కలుగనున్నట్లు సిద్ధాంతి వివరించారు. స్వామివారి ఆదాయం 2, ఖర్చు 8, అమ్మవారి ఆదాయం 14, ఖర్చు 2 ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడు స్వామివారికి అమ్మవారి తరపున ఆదాయం సమకూరుతోందని తెలిపారు. 12 రాశుల ఫలితాలను భక్తాగ్రేసులకు వివరించారు. సాయంత్రం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సేవ సాగిన స్వామివారి సేవ పశ్చిమ రాజగోపురం నుంచి బయలుదేరి తూర్పు రాజగోపురం ఎదుట ఏర్పాటుచేసిన వేదికపై అధిష్టింపజేసి పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత సిద్ధాంతిని ఆలయ ఈవో భాస్కర్‌రావు సన్మానించగా అనువంశిక ధర్మకర్త బీ నరసింహమూర్తి ప్రసాదాన్ని అందజేశారు.

#### ధార్మిక సభలు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని యాదగిరికొండపై సంగీత, సాహిత్య, ధార్మికసభలు నిర్వహించారు. పలువురు కళాకారులు గానకచేరీ చేయగా సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ సభల నిర్వాహణకు శివాలయానికి వెళ్లే మార్గంలో తాత్కాలిక పందిరి వేశారు. కార్యక్రమంలో ఈవో, డీఈవో దోర్భల భాస్కరశర్మ కుటుంబ సమేతంగా రాగా ఆలయ ప్రధానార్చకులు నల్లందీఘల్ లక్ష్మీనృసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, సూపరింటెండెంట్ డీ.నరేష్, రాకేష్‌రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


ధార్మిక సభల్లో భాగంగా గానకచేరీ

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడి మృతి

- అదే ప్రమాదంలో ఈ నెల 4న చెల్లెలు మృతి
- చికిత్స పొందుతున్న తల్లి
- ఆటో ప్రమాదంలో ఐదుగురికి చేరిన మృతుల సంఖ్య

**సూర్యాపేట రూరల్ / నాగారం, ఏప్రిల్ 9:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద ఈ నెల 4వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. విజయవాడ-హైదరాబాద్ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టిన ఘటనలో అదే రోజు ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, ఉపాధ్యాయురాలు లావణ్య(26) చికిత్స పొందుతూ ఈ నెల 7వ తేదీన మృతి చెందింది. ఇదే ప్రమాదంలో గాయపడిన చికిత్స పొందుతున్న గొలుసు మోక్షిత్(7) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు. మోక్షిత్ చెల్లెలు వేదాశ్విని (17నెలలు) ప్రమాదం జరిగిన రోజే మృతిచెందింది. తల్లి గొలుసు సంధ్య గాయపడి ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సంధ్య అత్తగారి ఊరు హైదరాబాద్ కాగా, తల్లిగారి ఊరు నాగారం మండలం పసునూరు గ్రామం. ఇద్దరు పిల్లలతో తల్లిగారి ఇంటికి వచ్చిన సంధ్య సూర్యాపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు పిల్లలతో కలిసి ఆటోలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో బలమైన గాయాలు తగిలిన వేదాశ్విని అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మోక్షిత్ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ ప్రమాదంలో సంధ్య ఇద్దరు పిల్లలూ మృతి చెందడం, ఆమె కూడా తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నండటంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా సంధ్య కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కుట్లు తొలగించుకోవడానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కుమారుడు, కుమార్తె చాలు అని సంతోషంతో కుటుంబ నియంత్రణ చేయించుకున్న సంధ్య వారిద్దరిని కోల్పోయి కన్నీరుమున్నీరవుతోంది.


అన్నా చెల్లెలు మోక్షిత్, వేదశ్విని(ఫైల్ ఫొటో)

## బొప్పారం ఊరకుంటలో అనుమానాస్పదంగా చేపలు మృతి

**కేతేపల్లి, ఏప్రిల్ 9 :** నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బొప్పారంలో అనుమానాస్పద స్థితిలో భారీగా చేపలు మృతి చెందాయి. సుమారు రూ.15లక్షల మేర నష్టం జరిగినట్లు సమాచారం. సంఘటన వివరాలిలా ఉన్నాయి. ఇటీవలి వరకు మూసీ ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వకు నీటి విడుదల కొనసాగడంతో ఈ కాల్వపై బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్న బొప్పారం ఊరచెరువు నీటితో నిండుగా ఉంది. భారీగా నీరు నిల్వ ఉండే ఈ చెరువులో స్థానిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు చేపల పెంపకాన్ని చేపట్టి, విక్రయం ద్వారా జీవనోపాధి పొందుతారు. ఈ ఏడాది సైతం చేపలు బాగా పెరుగుతున్నాయని కార్మికులు చేపల ఆదాయంపై ఆశలు పెంచుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం చెరువు వైపు వెళ్లిన కొందరు మత్స్యకారులు చెరువులో చేపలు మృతి చెంది ఉండడాన్ని గమనించారు. చెరువు చుట్టూ చూస్తే పెద్దఎత్తున చేపలు మృతి చెంది ఉండడంతో కన్నీటిపర్యంతమయ్యారు. రాబోయే కొద్దిరోజుల్లో చెరువులో చేపలు పట్టాల్సి ఉన్న దశలో చేపలు మృత్యువాతపడడంతో ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో దాదాపు 12నుంచి 14టన్నుల పైచిలుకు చేపలు మృతి చెందడంతో తమకు రూ.15లక్షల మేర నష్టం వాటిల్లిందని వారు వాపోయారు. ఇదిలా ఉంటే మూసీ ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో పూర్తి కాలుష్యకారకంగా మారిన నీటిలో ప్రాణవాయువు స్థాయిలు పడిపోవడం వల్ల చేపలు మృతి చెందాయా, చెరువులో ఏదైనా విషప్రయోగం జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు చెరువును సందర్శించి చేపలు మృత్యువాతపడడానికి గల కారణాలను అంచనా వేయాలని మత్స్యకారులు కోరుతున్నారు. చేపల మృతితో జీవనోపాధి కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు అల్వాల శ్రీను, వీరమల్లయ్య, ఉపాధ్యక్షుడు జిన్నె స్వామిలు కోరారు.


బొప్పారం ఊర కుంటలో భారీగా మృతి చెందిన చేపలు

### నిద్రిస్తున్న మహిళ మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

**భువనగిరి రూరల్, ఏప్రిల్ 9:** నిద్రిస్తున్న మహిళ మెడలోంచి పుస్తెలతాడును అపహరించారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎంబావిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంబావి గ్రామానికి చెందిన జక్కా నిర్మల తన ఇంటిలో నిద్రించింది. ఆమె అత్త జక్కా లక్ష్మీనర్సమ్మ మూత్రవిసర్జన కోసం వెళ్లి ఇంటి తలుపులు వేయకుండా వచ్చి నిద్రించింది. దీనిని గమనించిన గుర్తుతెలియని వ్యక్తి గాఢనిద్రలో ఉన్న జక్కా నిర్మల మెడలోని సుమారు 4.75 తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకొని పారిపోయాడు. తెల్లవారిన తర్వాత గమనించిన నిర్మల ఈ విషయాన్ని భర్త జంగారెడ్డికి తెలపడంతో ఆయన పోలీసులకు సమాచారమిచ్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### అటవీ శాఖ నుంచి ఆర్థికసాయం

**దేవరకొండ, ఏప్రిల్ 9 :** నల్లగొండ జిల్లా చందంపేట మండలం కోరుట్లలో మార్చి నెలలో లెంకల కొండయ్య రైతుకు చెందిన ఆవుదూడపై వ్యవసాయ బావి వద్ద చిరుత దాడి చేయడంతో ఆవు దూడ మృతి చెందింది. దీంతో కొండయ్య తమకు పరిహారం అందజేసి ఆదుకోవాలని అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేశాడు. ఆయన విజ్ఞప్తి మేరకు అటవీ శాఖ నుంచి రూ.12వేలు మంజూరైనట్లు సోమవారం దేవరకొండ అటవీ శాఖ రేంజ్ అధికారి సాయిప్రకాష్ తెలిపారు. దీంతోపాటు చందంపేట మండలంలో చిరుత సమాచారం నేపథ్యంలో తెల్‌దేవరపల్లి, కోరుట్ల, చిత్రియాల, పెద్దమూల, నల్లచలమూల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలతో అటవీ శాఖ నిఘా ఏర్పాటుచేసిందన్నారు. పశువులను, మేకలను అడవీ ప్రాంతాలకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరినట్లు సాయిప్రకాష్ తెలిపారు.

### బెల్ట్‌షాపుల్లో మద్యం పట్టివేత

**మర్రిగూడ, ఏప్రిల్ 9 :** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో బెల్ట్‌షాపులపై పోలీసులు దాడి చేశారు. మంగళవారం దామెరబీమనపల్లి గ్రామానికి చెందిన ఐతరాజు పాపయ్య ఇంట్లో మద్యం విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా 25 మద్యం బాటిళ్లు లభించాయని ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని పాపయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### వడదెబ్బతో ఇద్దరు వృద్ధులు మృతి

**మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 9:** వడదెబ్బకు గురై నల్లగొండ జిల్లాలో మంగళవారం ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన సామల పెంటయ్య(70), బండి అడవయ్య(65) ఎండతీవ్రతను తట్టుకోలేక సోమవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

# ఊరూ..వాడ..ఉగాది సంబరం


ఆత్మకూరు(ఎం)లో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్థులు

● భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..పంచాంగ శ్రవణాలు

**ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్:** క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. తెలువారి నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మామిడి, వేపాకు తోరణాలతో ఇళ్లను అలంకరించి, పిండివంటలు షడ్రుచుల ఉగాది పచ్చడి ఆరగించారు. అనంతరం ఆలయాల్లో పంచాంగ పఠనం నిర్వహించారు. ఉగాది వేడుకలను భువనగిరిలో ఉత్సాహంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్త, మునిసిపల్ వైస్‌చైర్మన్ మాయ దశరథ పాల్గొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ ప్రభుకుమార్ మాట్లాడుతూ హిందుత్వం, సంప్రదాయాలు పటిష్టంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ హెగ్డేవార్ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులోని రమణేశ్వరంలో ఉగాది మహోపాసన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించి శివ లింగాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిద్దగురు రమణానంద మహర్షి మాట్లాడుతూ ఉగాది అంటే యుగం ప్రారంభమైన రోజు అని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆ భగవంతున్ని ధ్యానించినట్లు భక్తులకు వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పంచాంగ శ్రవణం చేసి భక్తుల రాశి ఫలాలు ఎలా ఉన్నాయో తెలిపి ఏ రాశుల వారు ఎలా దైవారాధన చేయాలో మహర్షి స్వయంగా వివరించారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాలలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, కేశవపట్నం రమేష్, వివిధ పార్టీలకు చెందిన నేతలు, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

● యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం వీరభద్రస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు శివలింగానికి అభిషేకంతోపాటుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పంచాంగ శ్రవణంలో భవిష్యత్ గురించి పండితులను అడిగి తెలుసుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో కాటమయ్యకు బోనాలను సమర్పించారు.


సైదాపురంలో శివపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్‌అయిలయ్య దంపతులు

● భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయం, లక్ష్మీనారాయణ స్వామి ఆలయం, మండలంలోని కనుముకుల పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం, దేశ్‌ముఖి సాయి బృందావనంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబృందావనం క్షేత్రంలోని ఉత్సవాల్లో విశ్వశాంతి సాయిసేవా ప్రచార్ సమాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ఘంటా నారాయణస్వామిజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కనుముకుల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ నిర్మాణకర్తలు, జడ్పీటీసీ కోట పుష్పలత-మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంచాంగశ్రవణం జరిగింది. మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పూజారి రుద్ర పాండురంగశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. ఉత్సవాల్లో ఆలయం చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేష్, లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో చైర్మన్ అంకం వినోద్‌కుమార్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు శ్రేష్ఠి, ఉపాధ్యక్షుడు అంకం మురలి, దేవాలయం మాజీ అధ్యక్షులు అంకం యాదగిరి, గునిగంటి మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

● చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాలయంలో ఉగాది సందర్భంగా పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మదాంధ్ర భారత-భాగవత పద్య కంఠస్థ పోటీలు, తెలుగు భాష మాధుర్యం పై సదస్సు, ప్రకృతిని ప్రేమిద్దాం-ఉగాది పర్వదిన పరమార్థంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. భారత, భాగవతాలు సంస్కృతి- సంప్రదాయాలకు మార్గదర్శకాలని సాహితీవేత్త బడుగు శ్రీరాములు అన్నారు. విజేతలకు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ సరోజనమ్మ, సాహితీ వేత్త శ్రీరాములు బహుమతులను అందజేశారు. ఉగాది పురస్కారాన్ని ప్రిన్సిపాల్ సరోజనమ్మకు అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి పాల్గొన్నారు.

● అడ్డగూడూరు మండల కేంద్రంలో బీరప్పగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఉగాది పచ్చడి చేసి గ్రామంలో డోలు వాయిస్తూ ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సంఘం మండల శాఖ అధ్యక్షుడు తుప్పతి కృష్ణమూర్తి, మరాటి కుమారస్వామి, నాగులపల్లి సోమయ్య, నాగులపల్లి దేవగిరి, నాగులపల్లి రమేష్ ఉన్నారు.

● వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం గుట్టపైన ధ్రువమూర్తికి నవకలశ స్నపనం, విశేష అలంకరణ, సుదర్శన హోమాలను జరిపించారు. పంచాంగశ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మోహన్‌బాబు, విద్యుత్ శాఖ ఏఈ మచ్చేందర్ పాల్గొన్నారు.


మోత్కూరులో పంచాంగశ్రవణం వినిపిస్తున్న సిద్ధాంతి

● ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీటీసీ వై.కవితాఇంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జె.శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జె.నగేష్, చందర్, బి.ఉప్పలయ్య, రాజమల్లు, ఆత్మకూరు శివాలయ చైర్మన్ జి.అయిలయ్య, వై.లక్ష్మారెడ్డి, బి.ఇంద్రారెడ్డి, కె.బిక్షపతి ,జి.దశరథ, ఎస్.రాజు, పాల్గొన్నారు.

● రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లవణం ఉపేందర్, టి.సూర్యనారాయణ, కొంపెల్లి విజయనగరం, బోదాసు సుగ్రీవులు, చంద్రశేఖర్, ఊట్కూరి నరసింహ ఉన్నారు.

● మోత్కూరు పట్టణంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు కల్వాల కుటుంబం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. మోత్కూరులో సాయంత్రం రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో, రిటైర్డు జేడీ దివంగత కల్వాల సుధాకర్‌రావు నివాసంలో కల్వాల కుటుంబం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పూజారి లక్ష్మణమూర్తి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, కల్వాల ప్రకాష్‌రాయుడు, సురేందర్‌రావు, కల్వాల మాధవి-పవన్‌కుమార్, మాలతి-రవికాంత్, తిరుమల్‌రావు, మోహన్‌రావు, నవీన్, సినీగేయ రచయిత అభినయ శ్రీనివాస్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, లెంకల సుజాతవేణు, కూరెళ్ల కుమారస్వామి, వనం స్వామి, గనగాని నర్సింహ, అర్చకులు ప్రదీప్‌శర్మ, రాజలింగం, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రాజు పాల్గొన్నారు.

● మోటకొండూర్, గుండాల, రాజాపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, ఆలేరు మండలాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.


భువనగిరి మండలం రమణేశ్వరంలో అభిషేకం చేస్తున్న రమణానంద


భువనగిరి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న అర్చకులు


చౌటుప్పల్‌టౌన్: పద్యాల పోటీల విజేతలతో గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ సరోజనమ్మ


అడ్డగూడూరులో ఉగాదిపచ్చడి పంపిణీ చేస్తున్న బీరప్ప భక్తులు

## సమాజాన్ని చైతన్య పరిచే కవితలు రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న కవి ప్రతాపరెడ్డి

**భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 9:** సమాజాన్ని చైతన్య పరిచే కవితలు మరిన్ని రావాలని కవి, విమర్శకుడు కాసుల ప్రతాపరెడ్డి అన్నారు. శ్రీ క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకుని భూదాన్‌పోచంపల్లి మార్కండేశ్వరస్వామి దేవాలయంలో త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, సూర్య యూత్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి ప్రముఖ చిత్రకారుడు గుంటి దయానంద్ అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనంలో మార్కండేశ్వరస్వామి దేవాలయం అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేష్, త్రివేణి సాహితీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తడక యాదగిరి, పూర్వ అధ్యక్షుడు పట్నం కృష్ణకుమార్, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వేంకట బాలసుబ్రహ్మణ్యం, భారత లవకుమార్, గంజి యుగేందర్, గజ్జెల రామకృష్ణ, డాక్టర్ లింగారెడ్డి పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీ

**రామన్నపేట, ఏప్రిల్ 9:** మండల కేంద్రంలో హంస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు మంగళవారం తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే. చాంద్ ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, రావుల కన్నయ్య, మహ్మద్‌షేక్, లతీఫ్, కృష్ణ, బి.రాజు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం


ఎన్‌ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

**చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 9:** పట్టణంలోని రాజీవ్ భవన్ లో మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ 54 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ నాయకులు నవీన్ కుమార్, బోయ శివ, అజయ్, శ్రీధర్, భరత్, ప్రకాష్, అభిలాష్ పాల్గొన్నారు.



## ముస్లింలకు ఇఫ్తార్ విందు

**అడ్డగూడూరు/ మోటకొండూర్, ఏప్రిల్ 9:** అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో ముస్లింలకు స్థానిక ఎంపీటీసీ పాశం యాదమ్మసత్యనారాయణ నివాసంలో మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మాసున్ అలీ, దస్తగిరి, సలీమ్, మెహబూబ్ అలీ, ఖమరుద్దిన్ ఉన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని మసీద్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి, నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం, ఎలిమినేటి జంగారెడ్డి, గంధమల్ల జహంగీర్, బాస్కురుని రఘునాథ్‌రాజు, భూమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**వలిగొండ:** మండలంలోని మొగిలిపాక గ్రామ ముస్లింలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కిరణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి, పాల సంఘం చైర్మన్ సత్తయ్య, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ, విష్ణుచారి, ఇంద్రారెడ్డి, సత్యరాములు, సయ్యద్, మౌలానా, ఖాసీం పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేయాలి: రైతు సంఘం

**భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 9:** మూసీ పరివాహకమైన భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేయాలని, లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ నీటి పుణ్యమా అని కరువు కనబడకుండా పంటలు పండుతుందన్నాయని, మూసీ కాలుష్యం కారణంగా ఇక్కడి పంటకు ఏ గ్రేడ్ ఇవ్వకుండా బీ గ్రేడ్‌తో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు ప్రభుత్వం ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులంతా ఐక్యంగా ఉద్యమిస్తేనే ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. ఇందుకు రైతుసంఘం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పగిల్ల లింగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు సామ జంగారెడ్డి, సత్తిరెడ్డి, పద్మారెడ్డి, పాండురెడ్డి, మల్లారెడ్డి, దయాకర్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

# ప్రారంభాలు సరే.. కొనుగోళ్లేవీ..?

- అలాట్ కాని మిల్లులు, ఖరారు కాని రవాణా కాంట్రాక్టర్
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం రాశులు
- రాశులు పోయడానికి స్థలం లేక రైతుల ఇబ్బందులు


మోత్కూరు మార్కెట్‌యార్డులో పేరుకుపోయిన ధాన్యం రాశులు

**మోత్కూరు/ గుండాల, ఏప్రిల్ 9:** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోతోంది. ఈ నెల 1నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రకటన మేరకు జిల్లాలో ఈ నెల 1, 2 తేదీల్లో అన్ని మండలాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడిచినా నేటికీ కొనుగోళ్లు (తూకాలు) ప్రారంభించలేదు. గత ప్రభుత్వం కేంద్రాలే ఆలస్యంగా తెరిచేదని, ఈ ప్రభుత్వం కేంద్రాలు ప్రారంభించి కాంటాలు వేయడంలో జాప్యం చేస్తోందని రైతులు విమర్శిస్తున్నారు. మోత్కూరు మండలంలో ముశిపట్ల, దాచారం, పాటిమట్ల, పాలడుగు, మోత్కూరుతో పాటు అడ్డగూడూరు,ఆత్మకూరు(ఎం) మండలాల్లో పలు కేంద్రాలు తెరిచారు. కాని ధాన్యం కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. గుండాల మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను ప్రతి సంవత్సరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఐకేపీ ఆధ్వర్యంలో ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు రైతులు కోతలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నప్పటికీ సీతారాంపురం, మాసాన్‌పల్లి, రామారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. ఆయా గ్రామాల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2203, బీ గ్రేడు రూ.2183 మద్దతు ధర చెల్లిస్తుండగా, వ్యాపారులు రూ.1750 నుంచి 1800 వరకు చెల్లిస్తున్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

### ఎటుచూసినా ధాన్యం రాశులే

ఈ నెల 1 నుంచి ధాన్యం కొంటామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు మార్కెట్ యార్డుల్లో, ఐకేపీ, సింగిల్ విండోలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే స్థలాల్లో ధాన్యం రాశులు పోశారు. కొనుగోలు కేంద్రాలన్నీ ధాన్యం రాశులతో నిండిపోయాయి. కేంద్రాలు తెరిచినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో మార్కెట్లో పోసిన ధాన్యం రాశులు ఖాళీకాక వరి కోస్తున్న రైతులు ధాన్యం పోయడానికి స్థలం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మోత్కూరు మార్కెట్లో ఇప్పటికే సుమారు 15వేల బస్తాల ధాన్యం ఉంది. రైతులు ధాన్యం ఆరబెట్టి, ప్యాడీ క్లీనర్‌తో శుభ్రం చేసి రాశులు చేసి పెట్టారు. రైతులు ఇతర వ్యవసాయ పనులు వదులుకుని వారం రోజులుగా తమ ధాన్యం రాశులకు కాపలా ఉంటున్నారు. మార్కెట్లలో పోయడానికి స్థలం లేదని కొందరు రైతులు వరి కోయకుండా ఆపుతున్నారు.

### అలాట్ కాని మిల్లులు, ఖరారు కాని ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్

ఐకేపీ, సింగిల్‌విండోల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు తెరిచారు. కాని జిల్లా ఉన్నతాధికారులు కొన్న ధాన్యాన్ని పంపడానికి మిల్లులను అలాట్ చేయలేదంటున్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌ను ఖరారు చేయక పోవడంతో ధాన్యం కొనడం లేదని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ధాన్యం రాశులపై కప్పడానికి కొనుగోలు కేంద్రాల్లో పట్టాలు (టార్పాలిన్లు) కూడా ఇవ్వడం లేదంటున్నారు. మోత్కూరు మార్కెట్లో ఒక్కో పట్టాకు రూ.వెయ్యి డిపాజిట్ చేసుకుని ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు.

### కమ్ముకొస్తున్న మబ్బులు... ఆందోళనలో రైతులు

ఇది రేవతి కార్తె. రేవతి కార్తెలో వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. రోజూ మబ్బులు కమ్ముక వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం రాశులు తడిసి ధాన్యం చెడిపోతుందేమోనని, కోయకుండా ఉన్న వరి పంట దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### దళారులకు విక్రయించి నష్టపోతున్న రైతులు

జిల్లాలోని మార్చి చివరి వారం నుంచే యాసంగి వరికోతలు సాగుతున్నాయి. ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు రూ.2203 ఉంది. రైతులు వరి కోసిన తర్వాత ధాన్యాన్ని నిల్వ చేసే సౌకర్యం లేక వ్యాపారులకు క్వింటాలు రూ.1850కే విక్రయించి, నష్టపోతున్నారు. ఇటు ధర తక్కువతో పాటు, బస్తాలు వాడకపోయినా బస్తాకు (60కిలోలకు) రెండు కిలోల చొప్పున కోత, వేబ్రిడ్జి చార్జీ, తూకం వేయకపోయినా హమాలీ, గుమస్తామామూలు, విక్రయించిన వెంటనే డబ్బులు ఇవ్వకపోయినా ధాన్యానికి అయిన బిల్లులోంచి 2 శాతం కమీషన్ కోతతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులెవరూ తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు.

**వ్యాపారులకు విక్రయించా**



సీతారాంపురం గ్రామంలో ప్రతీ సంవత్సరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే వారు. ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో రూ.1800 ప్రైవేటుకు విక్రయించాను. పెద్దమొత్తంలో నష్టపోవాల్సి వచ్చింది.

\- లక్ష్మారెడ్డి రైతు , సీతారాంపురం, గుండాల

**మిల్లులు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ ఖరారు కాలేదు**

మోత్కూరు వ్యవసాయ మార్కెట్లో ఈ నెల 2న కొనుగోలు కేంద్రం ప్రారంభించాం. కొనుగోలు కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని పంపడానికి జిల్లా అధికారులు మిల్లులు అలాట్ చేయలేదు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ కూడా ఖరారు కాలేదు. మిల్లులు అలాట్ చేసిన వెంటనే ధాన్యం కొంటాం.

\- వరలక్ష్మి, సింగిల్‌విండో సీఈవో, మోత్కూరు


## జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ధాన్యం ఆరబోత..



భువనగిరి శివారులో సర్వీస్ రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

**భువనగిరి రూరల్, ఏప్రిల్ 9:** జాతీయ రహదారి సర్వీర్‌రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడంతో వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. హైదరాబాద్-వరంగల్ 163వ జాతీయ రహదారి భువనగిరి శివారులోని రాయిగిరి సర్వీస్ రోడ్డు మీదుగా యాదగిరిగుట్టకు, కలెక్టరేట్‌కు వెళ్లేందుకు అనుసంధానంగా రోడ్లు భవనాల శాఖ అధికారులు అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేశారు. అయితే రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు సరైన కల్లాలు లేక పోవడంతో గత్యంతరం లేక జాతీయ రహదారికి సంబంధించిన సర్వీస్ రోడ్లను వినియోగించుకొని ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఇటీవల భువనగిరి పట్టణానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు కె.మల్లేశం గమనించకుండా ధాన్యం రాశులపై నుంచి వెళ్తూ కింద పడిపోయి ప్రమాదానికి గురయ్యాడు. జిల్లా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం సరికాదని వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖల అధికారులు రైతులతో మాట్లాడి వాహనదారులకు ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరుతున్నారు.

**రహదారిపై ధాన్యం ఆరబోతలు నివారించాలి**



రైతులకు అవగాహన కల్పించకపోవడంతో తాము పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తున్నారు. దీంతో రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడు కల్లాలను వారి వ్యవసాయ బావుల వద్దనే క్లస్టర్ల వారిగా ఏర్పాటు చేయాలి. రహదారిపై ధాన్యాన్ని ఆరబోయకుండా చూడాలి.

\- శ్రీనివాస్, యువజన సంఘాల సమితి, జిల్లా ప్రధాన కార్యదర్శి

**రైతులకు అవగాహన కల్పిస్తాం: ఆర్‌అండ్‌బీ ఏఈ సైదులు**

రైతులు తమ ధాన్యాన్ని సర్వీసు రోడ్లపై ఆరబోస్తున్నారు. అయితే పడిగిపల్లి, అనంతారం, భువనగిరి బాగాయత్, రాయిగిరి పరిధిలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని ఇప్పటికే తాము విజ్ఞప్తి చేశాము. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రైతులకు కౌన్సిలింగ్ ఇచ్చి సర్వీస్ రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా చర్యలు తీసుకుంటాం.